# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..

మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

### ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు
### యెన్నం శ్రీనివాస్ రెడ్డి
### కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి
### అంబేద్కర్‌కు ఘన నివాళి పాల్గొన్న
### ఎస్పీ జానకి, మేయర్ డిప్యూటీ మేయర్


డా.బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ మమత శ్రీనివాస్ తదితరులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 14,ప్రభాతవార్త :** అంబేద్కర్ ఆశయాలను లక్ష్యంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషిచేయాలని ప్రభుత్వ విప్,మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమాజ అభివృద్ధి, సమానత్వం, ప్రజల ఐక్యత కోసం ప్రభుత్వం దృఢ సంకల్పంతో కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఉన్న చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహబూబ్ నగర్ పట్టణం అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.భారతదేశం అఖండంగా, ఐక్యంగా, శాంతియుతంగా ముందుకు సాగడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు" అనే అంబేద్కర్ సూత్రాన్ని ప్రస్తావిస్తూ, సమాజంలో విద్యా ప్రాధాన్యాన్ని పెంపొందించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాలు, మరియు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి జరుగుతోందని వివరించారు. ప్రతి కాలనీ, గ్రామంలో లైబ్రరీలు,స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు చదువుకునే అనుకూల వాతావరణం కల్పిస్తామని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ చర్యల ద్వారా యువతలో చదువుపై ఆసక్తి పెరిగి, సమాజంలో అవగాహన పెరుగుతుందని అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం అత్యంత కీలకమని, ఎలాంటి సమస్యలు వచ్చినా చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తుంచుకొని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన సాధనమని, ప్రజలు తమ ఓటును సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. కులం, మతం, డబ్బు వంటి అంశాలకంటే అభివృద్ధి, సేవా భావం, నిష్పక్షపాత నాయకత్వాన్ని చూసి ఓటు వేయాలని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.చిన్న వ్యాపారాలను ప్రోత్సహించాలని, తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ప్రభుత్వ పథకాల ద్వారా యువత, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని కోరారు. బ్యాంకింగ్ సదుపాయాలు, రుణాలు, మరియు ఇతర సహాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి విద్య, ఐక్యత, న్యాయం సరైన నాయకత్వం అత్యంత అవసరమని, ఈ నాలుగు మూలస్థంభాలపై ఆధారపడి దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ ప్రతి ఒక్కరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించడమే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, సమానత్వం, ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు, సంఘ సంస్కర్త అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవిత చరిత్ర చదవాలని,ఆయజీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, వర్గానికో నాయకుడు కాదని, ఆయన భారత దేశపు అన్ని వర్గాలవారికి సమాన హక్కులను కల్పించిన నాయకుడని అన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు.

జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అంతకు ముందు దళిత, కుల, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక అసమానతలు, అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడని పేర్కొన్నారు. కులరహిత సమసమాజ నిర్మాణం కోసం ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత,ఆర్.డి.ఓ నవీన్, కుల సంఘాల నాయకులు కంచి లక్ష్మణ్, బోయపల్లి నర్సింహులు, ఎం. బాలయ్య, మల్లెపోగు శ్రీనివాస్, జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, తదితరులు

## మహిళలు రాజకీయాల్లోకి రావాలి

### లింగ వివక్షత ఉండొద్దు
### మహిళా బిల్లుకు అందరూ మద్దతుగా
### నిలబడండి : ఎంపీ డీకే అరుణ
### మహబూబ్‌నగర్‌లో
### నారీ శక్తి వందన్ పాదయాత్ర

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మహిళలు రాజకీయాల్లో రాణించాలని, లింగ వివక్షత ఉండరాదని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. నారీ శక్తి వందన్ అధినియం (చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్) బిల్లుకు మద్దతుగా మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీ డీకే అరుణ పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. మహబూబ్ నగర్ స్టేడియం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు మహిళలతో భారీగా పాదయాత్రగా ర్యాలీ చేపట్టారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో మహిళలతో కలసి బతుకమ్మ ఆడారు. 2029 సార్వతిక ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని చట్టం చేయబోతున్నారని తెలిపారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో ప్రతి ఒక్క పార్టీ సభ్యులు పాల్గొని ఈ బిల్లుకు మద్దతుగా నిలవాలని వారిని విజ్ఞప్తి చేసారు. మహిళలు రాజకీయాల్లో రాణించే శక్తి పాలించే శక్తి మహిళలకు ఉందన్నారు. ఝాన్సీ లక్ష్మీ బాయి,రాణి రుద్రమ దేవి పోరాట పటిమ చూపిన వీర వనితలు ఉన్నారని, నారీ శక్తికి బాధ్యత ఇస్తేనే వికాసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. భారతదేశ పరిపాలనలో మహిళల భాగస్వామ్యం కావాలన్నారు. 2029లో మహిళా రిజర్వేషన్ 33శాతం అమలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ కంకణం కట్టుకొని పని చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా బిల్లుకు మద్దతు తెలుపుతూ 966 717 3333 నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. తెలంగాణలో 60 నూ తన అసెంబ్లీస్థానాలు పెరిగితే..60 మంది మహిళలు ఎమ్మెల్యేలు అవుతారని వివరించారు. అవినీతి రహిత పాలన మహిళతోనే సాధ్యం అవుతుందని, అన్ని రంగాలలో మహిళలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకురాలు బాలా త్రిపుర సుందరి, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎంపి డికె అరుణ, మహిళా నాయకులు


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్

**నారాయణ పేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ డా.వినీత్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు వసతి గృహంలోని బాత్రూమ్‌లు, నివాస గదులు, వంటశాల తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులు బాత్రూమ్‌లను సక్రమంగా వినియోగిస్తున్నారా, ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి దినచర్య గురించి తెలుసుకున్నారు. చదువుపై పూర్తి దృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని సూచించారు . చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక-మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహారనాణ్యత మరియు మెనూ గురించి వివరాలు తెలుసుకున్నారు పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సినిమాను వీక్షించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి - మిగతా3లో..

### అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా
## ప్రజా పాలన సాగుతుంది
### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన సాగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్త దిన పత్రికతో మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఎన్నెన్నో ఇబ్బందులు ఎదుర్కొని గొప్పగా ఎదిగి రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు మన అంబేద్కర్ అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే నాలాంటి వాళ్ళు ఎంతోమంది పదవుల్లో ఉన్నారన్నారు. సమానత్వం సామాజిక న్యాయం ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంటరానితనంతో కులవివక్షకు గురైె కూడా ఉన్నత విద్యను అభ్యసించి, దేశం గర్వించే అత్యున్నత స్థాయికి అంబేద్కర్ ఎదిగారని గుర్తు చేశారు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలబడడానికి కారణం ఆయన రచించిన రాజ్యాంగ విలువలేనని,సమాన అవకాశాలు, హక్కులు అందించి ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించిన ఆయన ఆశయ సాధనను కీర్తించారు. వారి మార్గాన్ని అనుసరించి మన భారత నిర్మాణంలో మనందరం పాలు పంచుకోవాలని చెప్పారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో ప్రజాపాలన సాగుతుందని చెప్పారు.నియోజకవర్గ,మున్సిపాలిటీలను అన్నివిధాల అభివృద్ధి చేశామన్నారు. మాది ఫామ్ హౌస్ ప్రభుత్వం కాదు, మాకు ఫామ్ హౌస్‌లు కూడా లేవని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చెప్పారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి
### బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి
### చేయాలి : రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి
### క్రమశిక్షణ, ఉన్నత చదువులతో జీవితంలో
### ఏదైనా సాధించగలం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, అందరూ ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో షెడ్యూల్డ్ కాస్ట్ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డా. జి. చిన్నా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కే. శివసేన రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు అంబేద్కర్ జీవితంపై పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు అంబేద్కర్ జీవితం, ఆయన ఆశయాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి గురించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం విద్యా ద్వారానే అంటరానితనం అస్పృశ్యతను దూరం చేయవచ్చని నమ్మారన్నారు. ఆయన ఆ రోజుల్లోనే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని లైబ్రరీలో అన్ని పుస్తకాలు చదివిన ఘనతను సాధించారన్నారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆయన న్యాయశాఖ మంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దేశంలో అమలవుతోందని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో పాలన జరగాలని,రాజ్యాంగ ఉల్లంఘనలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ లాంటి మహనీయుల కృషి ఫలితమే నేడు సమాజంలో సమానత్వం విరాజిల్లుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ సారిస్తోందని, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఉన్నత విద్యాలయాలు నెలకొల్పుతోందని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని బాగా చదివించాలని విద్య ద్వారానే ఉన్నత స్థాయికి రాగలమని గుర్తు చేశారు.క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ కే. శివసేన రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుందని, అంబేద్కర్ చెప్పినట్లుగా ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఎంతోమందికి నేడు ఎన్నో మంచి పనులు జరుగుతున్నాయని, కాబట్టి ఆయన దేవుడు లాంటి మనిషి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రపై పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టి ఆయన ఘనతను తెలియజేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం సమాజానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా సమాజానికి సేవ - మిగతా3లో..


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్

### అంబేద్కర్ ఆశయాలు
## ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం
### నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బి భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దిక్సూచిగా నిలిచిన డా. బి.ఆర్. అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ డా వినీత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు,న్యాయం కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అంబేద్కర్ తన జీవితంతో నిరూపించారని తెలిపారు.విదేశాలలో ఉన్నతవిద్యను అభ్యసించి,తన మేధస్సుతో భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో అనేక అంశాలను పొందుపరిచారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. యువత కూడా అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్య లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు.జిల్లాఎస్పీ డా.వినీత్ మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శమైన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం అమలులో ఉండటం వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు - మిగతా3లో..


నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### రాజ్యాంగం ముఖ్యాంశాల పేరుతో పుస్తకాల ముద్రణ
### అంబేద్కర్ కృషితోనే అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు
### జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధికి కృషి
### అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపీ మల్లు రవి
### గద్వాలలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**గద్వాల ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో అణగారిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించడంతో విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఆయా వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పించబడిందని నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గద్వాల అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ఎంపీ మల్లురవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా అతిథులు,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలు, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన వేదిక వద్ద అంబే డ్కర్ చిత్రపటానికి పూజలు చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని సులువుగా అర్థం చేసుకోవడానికి పీఠికను ఆధారంగా చేసుకుని భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పేరుతో తాను స్వయంగా 30 వేల పుస్తకాలను ముద్రింపజేసినట్లు చెప్పారు. ప్రజలు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకునేందుకు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఇతర అంశాలు దోహదపడతాయన్నారు. సమాజంలోని అవస్థలు రూపుమాపాలంటే ప్రజల్లో ఉండి పోరాటం చేసేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉపయోగపడతాయన్నారు. రిజర్వేషన్స్ వలన ఎంతోమంది అణగారిన వర్గాల ప్రజలు ప్రజాప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా ఎదగడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మేలుకు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రంలో నూతనంగా 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలను స్థాపించి, అన్ని వర్గాల విద్యార్థులు అక్కడ కలిసి చదువుకునేందుకు కృషి చేస్తుందన్నారు. జిల్లాలో తరచూ విజిలెన్స్, దిశ కమిటీ, ఎన్ ఫోర్స్ మెంట్ సమావేశాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పాటుపడతామన్నారు. డోర్నకల్ నుంచి సూర్యాపేట, నల్లగొండ, కల్వకుర్తి, నాగర్కర్నూల్, వనపర్తి మీదుగా గద్వాల వరకు రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల రైల్వే స్థలంలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. గద్వాలలో అంబేద్కర్ కళాభవన్ నిర్మాణానికి, నూతన విగ్రహ ఏర్పాటుకు, బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి తన ఎంపీ నిధులను కేటాయిస్తానన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సంక్షేమ వసతి గృహాల్లో, పాఠశాలల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి తన ఎంపీ నిధులను కేటాయిస్తానన్నారు. జిల్లాలో ఇతర సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఎల్లవేళలా సహకారం అందిస్తానన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ నిమ్న కులాల ప్రజల అభ్యున్నతికి ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని, ఆయన తన జీవితాంతం అందరికీ స్వేచ్ఛ, సమానత్వాల కోసం కృషి చేశారన్నారు. రాజ్యాంగంతో భారతదేశం గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా రూపొందడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. శాసన, న్యాయ వ్యవస్థలతో పాటు సివిల్ సర్వీసులు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, ఇతరాత్ర చట్టాల గురించి రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ ద్వారా ప్రస్తావించడం జరిగిందన్నారు. సెన్సస్ సమయంలో జిల్లా ప్రజలు సరైన సమాచారం ఇవ్వడం వలన భవిష్యత్తులో రిజర్వేషన్స్, ఇతర విషయాల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు. జిల్లాలో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని, ఎక్కడైనా అంటరానితనం ఉంటే తగు చర్యలు తీసుకుంటామన్నారు. భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు చదవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఏదైనా ఒక చట్టాన్ని రూపొందించడానికి ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయని, అలాంటిది భారత రాజ్యాంగాన్ని సమగ్రంగా రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం మన అందరి అదృష్టమని కొనియాడారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ప్రతి పౌరుడికి సహజసిద్ధ కవచ కుండలాల వంటివని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13 నుంచి 18 వరకు రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, అంబేద్కర్ జయంతి రోజున వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు చెప్పారు. రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా అర్రైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇతర అతిధులు, పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలు ప్రసంగించారు. అనంతరం డిఎస్పి మొగిలయ్య అతిధులు, కార్యక్రమానికి వచ్చిన వారందరితో రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే విష్ణు అనే విద్యార్థి అంబేద్కర్ పై పాడిన పాట ఆలోచింపజేసింది. అంతకుముందు గద్వాల ఐడిఓసి వద్ద నిర్వహించిన వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నీలి శ్రీనివాసులు, గద్వాల మున్సిపల్ ఛైర్పర్సన్ జయలక్ష్మి, వైస్ ఛైర్మన్ శంకర్, జెడ్పి మాజీ ఛైర్పర్సన్ సరిత, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నేతలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లురవి

## స్థల దాతను సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే


స్థల దాతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**కేటిదొడ్డి ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామానికి చెందిన గౌళ్ల లలితమ్మ నాగిరెడ్డి స్థలాన్ని అందించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం అయన విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు స్థలదాత గౌళ్ల లలితమ్మ నాగిరెడ్డి ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువాతో సత్కరించి, సన్మానించారు. జ్ఞానానికి ప్రతీక, రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో తన స్వంత భూమిని త్యాగం చేసిన గౌళ్ల లలితమ్మ నిజమైన స్ఫూర్తిదాత అని, బాబాసాహెబ్ ఆశయాలను గౌరవిస్తూ, ఈ ప్రాంత ప్రజలకు ఆయన మార్గదర్శకత్వాన్ని గుర్తుచేసేలా విగ్రహ ప్రతిష్ఠకు సహకరించిన మీ దాతృత్వం మరువలేనిది. మీ పేరు ఈ విగ్రహంతో పాటు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది." అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా స్థలదాత గౌళ్ల లలితమ్మ నాగిరెడ్డి మాట్లాడుతూ సమాజానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడి విగ్రహం నా స్థలంలో కొలువుదీరడం నా అదృష్టం. ఇది నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను" అని దాత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి తగ్గించడానికే క్రీడలు..

**అడ్డాకుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** శ్రీ ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా మంగళవారం నాడు మండల పరిధిలోని కందూరు గ్రామంలో మండల అధ్యక్షులు కందూరు బోయ రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్ జిల్లా నాయకురాలు కారెడ్డి లక్ష్మి హాజరై క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి వారికి మంచి ప్రోత్సాహం ఇవ్వాలని ఉద్దేశంతో క్రికెట్ వాలీబాల్ కోకో ఆటలను ఆడించడం జరుగుతుంది. ఆటల వల్ల మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, శాఖపూర్ మల్లికార్జున్, నటల గోపాల్, రమేష్,యశ్వంత్, గణేష్, విజయ్, ఆశ వర్కర్లు, యువకులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సంసద్ ఖేల్ క్రీడలు ప్రారంభిస్తున్న నాయకులు

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన శ్వేతా విద్యా మందిర్ విద్యాలయం

**కోయిలకొండ ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** కోయిల్ కొండ మండలం పారుపల్లి గ్రామంలోని శ్వేత విద్యా మందిర్ విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని శ్వేతా విద్యా మందిర్ విద్యాలయ చైర్మన్ డాక్టర్ నరేందర్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ అభ్యాస్ అకాడమీ వారు ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సుల్లో నిర్వహించిన పరీక్షల్లో మా విద్యాలయ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. మంజునాథ్ స్టేట్ రెండవ ర్యాంకు, సృజన రెడ్డి, స్వప్న బుగ్యానాయక్ స్టేట్ మూడవ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సుల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో మెమెంటోస్ తో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. శ్వేతా విద్యా మందిర్ విద్యాలయం స్థాపించిన నాటి నుంచి నేటి వరకు విద్యారంగంలో పాఠశాల విద్యార్థులు దూసుకుపోయి విజయకేతనం ఎగరవేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన పాఠ్యాంశాలను బోధించడం వల్ల పోటీ పరీక్షలలో సైతం విజయదుంది బి మోగించడం జరుగుతుందన్నారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ అందజేత

**దేవరకద్ర నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి బుచ్చన్న**

**దేవరకద్ర, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అంబేద్కర్ జయంతి సందర్భంగా గోపన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్, అరటి పండ్లు పంపిణీ చేశారు. తీవ్ర ఎండల నేపథ్యంలో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. కూలీలు ఈ ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేస్తూ, కుమ్మరి బుచ్చన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, వడ్డే ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, బాల్ నాగన్న, వాటర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.


మజ్జిగ, అరటిపండ్లు అందజేస్తున్న దృశ్యం

## క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే..

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమం ఎంత దోహదపడుతుందని తహసిల్దారు ఎల్లన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమంలో ఎంఈఓ మురళీకృష్ణ, బిజెపి నేతలతో కలిసి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ఆయా క్రీడల్లో రాణించేలా ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. శరీర దారుఢ్యం, ఐకమత్యానికి ప్రతీక గా క్రీడలు నిలుస్తాయని తెలిపారు. జాతీయస్థాయిలో రాణించాలంటే గ్రామీణ క్రీడల్లో పట్టు సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్య తో పాటు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని సూచించారు. ఈ పోటీలు రెండు రోజులపాటు కొనసాగుతాయి. మొదటి రోజువాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ బాలికల విభాగంలో చిన్న చింతకుంట జట్టు ప్రథమ బహుమతి, మద్దూరు జట్టు ద్వితీయ బహుమతి సాధించాయి. వాలీబాల్ బాలుర విభాగంలో కురుమూర్తి గ్రామం మొదటి బహుమతి, నెల్లికొండి ద్వితీయ బహుమతి సాధించారు. కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో కురుమూర్తి మొదటి బహుమతి ,నెల్లికొండి ద్వితీయ బహుమతి సాధించినట్లు పీఈటీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దశరథ్, నాయకులు నరేందర్ జి.డా. రాము, డా. వెంకటేశ్వర రెడ్డి ,పల్లమరి వెంకటేష్, మనోహర్, రామన్ గౌడ్, వెంకటేష్, వార్డు సభ్యులు నరేష్, లక్ష్మణ్, నాగేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

## ఉచిత కంటి వైద్య శిబిరం

**కౌన్సిలర్ బింగి జయలక్ష్మి మహేష్ యాదవ్**

**కొల్లాపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** కొల్లాపూర్ మున్సిపాలిటీ చుక్కాయిపల్లి గ్రామంలో డా. బిఆర్ అంబేద్కర్ 135వ.జయంతిని పురస్కరించుకొని మిత్ర కంటి వైద్య ఆసుపత్రి వనపర్తి వారిచే కౌన్సిలర్ బింగి జయలక్ష్మి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు గ్రామానికి చెందిన కంటి సమస్య కలిగిన రోగులకు పలు రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ బింగి జయలక్ష్మి మహేష్ యాదవ్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, దృష్టి నష్టాన్ని నివారించడానికి రెగ్యులర్ కంటి పరీక్షలు చాలా ముఖ్యమైనవి అని కంటి సమస్యలు ముందుగానే కనుగొని బాగుచేయించుకోవడం చాలా అవసరం అని తెలియజేశారు. ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన మిత్ర కంటి వైద్య ఆసుపత్రి బృందానికి, 2వ వార్డు కౌన్సిలర్ బింగి జయలక్ష్మి మహేష్ యాదవ్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ బింగి జయలక్ష్మి మహేష్ యాదవ్

# విశ్వజనులు మెచ్చిన నేత డా. బి.ఆర్.అంబేద్కర్


భూత్పూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్


అమిస్తాపూర్ నుంచి భూత్పూర్ వరకు హెల్మెట్ ధరించి బైక్‌ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన సర్పంచ్


నివాళ్లుర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

**భూత్పూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** తన మేధా సంపత్తి, అకుంటిత దీక్షతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తెచుకుని విశ్వజనులు మెచ్చిన నేతగా డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ వెలుగొందారని దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం చేశారు. డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 135జయంతి సందర్భంగా మంగళవారం భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్, భూత్పూర్‌లలో ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యకర్తలేర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఆహర్నిశలు శ్రమిస్తూ వారి బాగోన్నతికి పాటుపడ్డారని అన్నారు. వచ్చే ఏడాది విద్యాసంవత్సరంలో రు. 200కోట్లతో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌నేర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు.

**అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలి : డీఎస్పీ వెంకటేశ్వర్లు**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా ప్రతి రాజకీయ నాయకులు, యవతీయువకులు నడుచుకోవాలని జయంతి వేడుకల్లోపాల్గొన్న మహబూబ్‌నగర్‌పోలీస్ డీఎస్పీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొల్గర నర్సింహులు తదితరులు ప్రసంగించగా, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి వెంకట నర్సింహ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్‌లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఆనంద్‌రెడ్డి(పోతులమడుగు), మాసగౌడ్(కప్పెట), వలిశెట్టి వెంకటేష్(కొత్తమొల్గర), తాళ్లగడ్డ సంజీవ రెడ్డి(హస్నాపూర్)నాయకులు బజార్ పరుశురాం, గడ్డం యాదయ్య, గడ్డం ఎల్లప్ప, పులగుర్ల మల్లేష్, మట్టి ఆనంద్, కెండ్యాల నరేందర్, కెండ్యాల రాజేష్‌కుమార్, కెండ్యాల మశ్చందర్, సురేష్‌కుమార్, కోరె పవన్‌లతో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గడ్డం భీమస్వామి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. రోడ్డు నియమావళిని పాటిస్తూ డీఎస్పీ చేయించిన ప్రమాణాలను ఎమ్మెల్యే జీఎంఆర్‌తో సహా వేడుకలకు హాజరైన నాయకులు, యువకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమిస్తాపూర్‌లో బైక్‌ర్యాలీని ప్రారంభించి పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు**

అమిస్తాపూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్ అనంతరం పోలీస్ శాఖ రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా హెల్మెట్లతో నిర్వహించిన బైక్‌ర్యాలీలో ఎమ్మెల్యే జీఎంఆర్ హెల్మెట్ ధరించి అమిస్తాపూర్ నుంచి భూత్పూర్ చౌరస్తా వరకు హెల్మెట్ ధరించి బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. అమిస్తాపూర్‌లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆరోవార్డు కౌన్సిలర్ కెండ్యాల శ్రీనివాస్, ఏడో వార్డు కౌన్సిలర్ లత సూరన్నగారి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి**

**మల్దకల్ ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి.. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గద్వాల జిల్లా పరిధిలోని మల్దకల్ మండలం పెద్దపల్లిగ్రామంలో పంచాయతి కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ విద్య సంవత్సరంలో గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానం చేసి గ్రామస్థుల సమక్షంలో అభినందించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారు రాసిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు భారతదేశం ఆదర్శ దేశంగా నిలుస్తుందని... అంబేద్కర్ దళితులకు ఒక స్ఫూర్తి, దళితుల కొరకు చాలా కష్టపడి హక్కులు కల్పించేలా రాజ్యాంగం రూపొందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**ఆత్మకూర్ ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధగ్రామాలలో మంగళవారం రోజు బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మున్సిపల్ చైర్మన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, ఎంవి రామన్ విద్యా సంస్థల అధినేత మొగిలి శ్రీధర్ గౌడ్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగానే నేడు దేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నారని అంబేద్కర్ ఆశయ సాధన కోసం కుల మతాల కతీతంగా యువత ముందుండాలని వారు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా వెలుగుందిన అంబేద్కర్ దేశానికి దిశ, దశ చూపించడంలో అగ్రగామిగా నిలిచారని చదువుతూనే పేదరికం, కుల నిర్మూలన సాధ్యమవుతుందని విషయాన్ని అంబేద్కర్ చెప్పిన విషయాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వివరించాల్సిన అవసరం నేటి యువతపై ఉందని వారు పేర్కొన్నారు. అంతే కాకుండా మండలంలోని జూరాల గ్రామంలో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తులసిరాజు యాదవ్ గ్రామ సర్పంచ్ నర్సింలు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

**శాంతినగర్‌లో..**

**వడ్డేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ శిల్పి సామజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సారంద మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ పావని, 9వ వార్డ్ కౌన్సిలర్ పోలికల్లు సూరి, మాణిక్యం, రవి, ఎల్లప్ప, రిటైర్డ్ హెడ్ మాస్టర్ రామ్మోహన్, మున్సిపాలిటీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి**

**అడ్డాకుల, ఏప్రిల్14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో డా. భీమ్ రావు అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, అడ్డాకుల మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మద్దూరి జితేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, కందూర్ రమేష్, అడ్డాకుల బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొడ్డు రమేష్, రాజు నాయక్, మహేష్ యాదవ్, భాస్కర్ గౌడ్, చంద్రకాంత్, డేవిడ్, అబ్రహాం, మనోహర్, నిరంజన్ గోరి, అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ జయంతి వేడుకలు**

**నవాబ్‌పేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ ఆయన చేసిన కృషిని నెమరు వేసుకొని అంటరానితనాన్ని సమాజ నిర్మూలన వైపు నడిపే విధంగా ఆయన చేసిన కృషిని మండల వ్యాప్త నాయకులు కొనియాడారు. స్త్రీలకు చదువు విషయంలో వారి హక్కుల విషయంలో బహుజనులకు ఆర్థికంగా జీవనోపాధి పరంగా నిలదొక్కుకునే దిశగా అడుగులు వేసిన చట్టాలు తెచ్చి రాజ్యాంగ నిర్మించిన మహా మేధావిగా ప్రపంచ స్థాయిలో ఆయనకు అంత గుర్తింపు ఉండడం భారత దేశ జ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని జయంతి కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడారు. గ్రామాల్లో కుల మతాలకతీతంగా జయంతి వేడుకల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు, యువకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. యనుమనగండ్ల నవాబుపేట, కూచూరు, కొల్లూరు, గురుకుంట, కాకర్లపాడు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు పాల్గొన్నారు.

**ఈతరం బుద్ధుడు డా. బి.ఆర్ అంబేద్కర్**

**బిజినేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ప్రతినిధిగా సమాజ సేవ చేసిన ఈ తరం బుద్ధుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకులు మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగివిజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని డాక్టర్ అంబేద్కర్ జీవితమే ఓ స్ఫూర్తి అని చెప్పారు. విద్యే అసలైన శక్తి అని, సమాజంలో దురాచారాలు పోవాలంటే హక్కులు అడగడం కాదు సాధించుకోవాలని సమాజానికి చాటి చెప్పిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అన్నారు. సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు మాట్లాడుతూఅంబేద్కర్ జయంతి కేవలం ఒక జయంతి కాదని, సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానానికి నాంది పలికిన ఓ ఉద్యమ యోధుడికి అర్పించే ఘన నివాళి అన్నారు. ఆయా గ్రామాల్లో బైక్ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దాసర్ల వెంకటస్వామి, రాజేందర్ గౌడ్, సత్యశీలసాగర్, కరిగెళ్ళ దశరథం, మంగి మురళి, సుదర్శన్, రామ్ చందర్ ,మహేందర్, నరేందర్ గౌడ్, లేట్ల వెంకట్, హరీష్ రెడ్డి , సర్పంచ్ ఉప్పనమోని లక్ష్మమ్మ ,గట్టు, తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగిందాం...**

**ఉప్పునుంతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మర్రి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్, సర్పంచ్ సత్తు భూపాల్ రావులు పాల్గొని నివాళులర్పించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొని జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కర్నే లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఎంపిడిఓ రేవత్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, ఉప తహసీల్దార్ రమేష్ నాయక్, సూరం ప్రశాంత్ రెడ్డి ( బిట్టు), వార్డు సభ్యులువీర స్వామి , ఉస్మాన్, బాల గౌడు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు పాత్కుల కురుమయ్య, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ మాజీ డైరెక్టర్ సి. హెచ్ సుధాకర్, బొల్లె బాలయ్య, పాత్కుల రామచంద్రయ్య, డిఎస్పీ నాయకులు శ్రీధర్, మెడమెని భాస్కర్, అంతటి శేఖర్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, పాత్కుల నీరంజన్, అంబేద్కర్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో ని పెనిమె ళ్ళ, దాసర్లపల్లి , గువ్వలోని పల్లి, వెల్టూరు , కంసానిపల్లి తదితర గ్రామాలలో డా. బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి ఆయా గ్రామాల సర్పంచులు మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి, శ్రీ దేవి నర్సింలు, ఉప సర్పంచ్ పానుగంటి శంకర్ ,చింతోజు వెంకటేష్ , చీమర్ల లలిత వెంకటేశ్వర్లులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఆసుపత్రిలో...** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిణి డాక్టర్ స్వప్న, డాక్టర్ అభిలాష్, నర్సింగ్ ఆఫీసర్ ఉపత్, సుశీల, నిర్మల, ఫార్మసిస్ట్ కుమార చారి, ఎంఎల్ హెచ్ పి ఎస్, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**డా. బాబు జగ్జీవన్ రామ్ భవనంలో....**

డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు డా. బాబు జగ్జీవన్ రామ్ భవనంలో మంగళవారం ఎంఆర్ పిఎస్, ఎంఎస్ ఎఫ్, ఎంఇఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బహుజనుల ఆశా కిరణం, మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యువజన సంఘాలు,, విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు, విద్యార్థులు, నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కాపురం మహేష్, జిలకర సాంబ శివరావు, నారాయణ, సౌట ఖాసీం, తిరుపతయ్య, రొయ్యల శ్రీనివాస్, రాజగోపాల్, ఆంజనేయులు, ఆకారపు పరమేష్, అంజి, సునీల్, గద్దల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మండలంలో..**

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో, గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా కంబలపురం గ్రామంలో శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఎస్సై హిమబిందు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సమానత్వ స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆయన మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజం కోసం ఆయన చేసిన సేవలను చిరస్మరణీయమని కొనియాడారు. తదనంతరం శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు రోడ్డు భద్రత నియమాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబాలాపూర్ సర్పంచ్ పర్వత్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఉప సర్పంచ్ నార్యనాయకు వార్డు మెంబర్లు యువకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

**ఆదర్శనీయుడు అంబేద్కరుడు**

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ సృష్టికర్త డా. బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని తహసిల్దార్ ఎల్లన్న అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎంఈఓ మురళీకృష్ణ, ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డితో కలిసి మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరారు. పర్దిపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మైబు లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో డా. బి.ఆర్ అంబేద్కర్ ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలలో ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి**

**రేవల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ. జన్మదిన ఉత్సవాలు మన గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శానాయి పల్లి వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. రేవల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటంతో కోలాటం ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహనీయుడు అని, వఈరోజు ఆయన కృషివల్లె ఉన్నా మని కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్, కురుమయ్య, శివకుమార్, వాడలపర్వతాలు, యువజన సంఘంసభ్యులు పాల్గొన్నారు.


అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


అంబేద్కర్ జయంతి వేడుకల్లో నాయకులు


బిజినపల్లి లో అంబేద్కర్ జయంతి వేడుకలు


ఉప్పునుంతలలో అంబేద్కర్ కు ఘనంగా నివాళులు


వేడుకల్లో పాల్గొన్న ఎస్సై హిమబిందు


పూలమాలలు వేస్తున్న సర్పంచ్ శివకుమార్


రేవల్లిలో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగిందాం...**


పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న యాట రామకృష్ణ

**జడ్చర్ల ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ జడ్చర్ల మండలం లింగంపేట గ్రామంలో ఓబిసి మండల అధ్యక్షులు శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జడ్చర్ల మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ముదిరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతరం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ సర్పంచ్ బాలస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ గౌడ్, బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బరిగాలా శ్రీశైలం ముదిరాజ్ ,ధనుంజయ , శివశంకర్ రెడ్డి, పవన్‌కుమార్, కురుమయ్య, తిరుపతి, శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేల్ సంసద్ మహోత్సవంలో గెలుపొందిన వారికి బహుమతుల అందజేత



**జడ్చర్ల ఏప్రిల్ 14,ప్రభాతవార్త :** భారతదేశపు అతిపెద్ద క్రీడావేదిక ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవంలో భాగంగా లింగంపేట్ గ్రామంలో నిర్వహించినటువంటి ప్రధానమంత్రి క్రీడలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులుయాట రామకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో లింగంపేట గ్రామం లో క్రికెట్ ప్రధమ బహుమతి ఉదండాపూర్ సాధించడం జరిగింది. రెండవ బహుమతి లింగంపేట్ సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాట రామకృష్ణ మాట్లాడుతూ జడ్చర్ల మండలంలో ఉదండాపూర్ గ్రామం గెలవడం చాలా గర్వ కారణమని రెండవ బహుమతి లింగంపేట్ గెలవటం చాలా సంతోషకరమని వర్షం వ్యక్తం చేశారు. ప్రథమ బహుమతి ఉదండాపూర్ గ్రామానికి మండల అధ్యక్షులు రామకృష్ణ చేతుల మీదగా కప్పు ఇవ్వడం జరిగింది రెండో బహుమతి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కుమార్ యాదవ్ మండల ప్రధాన జగదీశ్వర్ ధనుంజయ చేతుల మీదుగా రెండవ కప్పు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, ఓబీసీ మండల అధ్యక్షులు శివ కుమార్ యాదవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, బిజెపి నాయకులు ధనుంజయ్, బూత్ అధ్యక్షులు శివకుమార్, కురుమయ్యా, రాజు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, వార్డ్ మెంబర్ కృష్ణయ్య, వార్డ్ నెంబర్ రాము, బిజెపి నాయకులు , బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విజేతలకు బహుమతులు అందజేత

**దామరగిద్ద, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయాలే మనకు మార్గదర్శకమని, రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డా. బి.ఆర్ అంబేద్కర్‌దేనని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. రాజ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం దామరగిద్ద మండల కేంద్రంతో పాటు కానుకుర్తి, మల్ రెడ్డిపల్లి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించారు. కాను కుర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ నారాయనోళ్ల నారాయణతో కలిసి అంబేద్కర్ జ్ఞాన భవనానికి భూమిపూజ నిర్వహించారు.అలాగే గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలు, రన్నరప్ జట్లకు రూ.15 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అపారమని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు.యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు, సర్పంచులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించిన పోలీసులు



శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని అయ్యవారిపల్లి స్టేజి వద్ద ప్రమాదాల నివారణ మార్కింగ్ ఇస్తున్న ఎస్సై

**ఉప్పునుంతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలంలో రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించారు. రోడ్డు భద్రత కు ప్రాధాన్యత ఇస్తూ ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంగళవారం మండలంలో ని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పై ఉన్న అయ్యా వారి పల్లి స్టేజి పరిధిలో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో పాటు తరచుగా జరుగుతున్న ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా ప్రాంతాన్ని గుర్తించామని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఆ ప్రాంతంలో జిబ్రాక్రాసింగ్ పూర్తిగా నిలిచిపోవడంతో పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గమనించి, వెంటనే ఆ ప్రాంతాలలో తెల్లటి పెయింటింగ్ తో జీబ్రా క్రాసింగ్ ను పునరుద్ధరించామని ఆయన పేర్కొన్నారు. దీంతో ప్రజలు, వాహన చోదకులు రోడ్డు సురక్షితంగా దాటేందుకు వీలుంటుందన్నారు.ఆర్రీవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించామని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ సూచించారు. హెల్మెట్, సీటు బెల్టు వినియోగం, అపరిమితమైన వేగం తో వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్సై పేర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యమని, ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్సై అన్నారు.

## విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేసిన సర్పంచ్

**బిజినేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తరగతుల వారీగా చదువుల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబర్చిన 24 మంది విద్యార్థులకు స్టడీ చైర్స్, నోటుబుక్స్ గ్రామానికి చెందిన దాతలు జిల్లెల కుటుంబీకులు అందజేయడం అభినందనీయమని సర్పంచ్ ఉప్పనమోని లక్ష్మమ్మ కొనియాడారు. గంగారం గ్రామంలో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు చిన్నప్పటి నుంచే మంచి నడవడిక, క్రమశిక్షణతో ఉన్నత విద్యాభ్యాసం చేసి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు హరీశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ మారేపల్లి శారద శంకర్ గౌడ్, గట్టు, దాతలు జిల్లెల మునయ్యా, జిల్లెల మహేష్, జిల్లెల నాగేష్, బోనాసి వల్లయ్యా, జిల్లెల చింతలయ్యా, బోనాసి పర్వతాలు, జిల్లెల చరణ్, జిల్లెల శివ వెంకట్, జిల్లెల సుల్తానమ్మ, జిల్లెల నాగరాజు, జిల్లెల భాస్కర్, జిల్లెల కృ ష్టయ్యా, చింతగళ్ల నాగేశ్వరరావులు ఉన్నారు.

## ముదిరెడ్డిపల్లి వద్ద అండర్ పాస్ పెట్టకపోతే

◆ రోడ్డు పనులు చేయనివ్వం ◆ రోడ్డు పనులు నిలిపివేసిన గ్రామస్తులు



రోడ్డు పనులు ఆపేసిన గ్రామస్తులు

**రాజాపూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద జరుగుతున్న బ్రిడ్జి పనుల్లో ముదిరెడ్డిపల్లి చౌరస్తాలో అండర్‌పాస్ ఏర్పాటు చేయకుండా పోలేపల్లి స్టేజీ వద్ద అండర్‌పాస్ ఏర్పాటు చేస్తున్నారని తమ గ్రామ చౌరస్తాలనే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారంముదిరెడ్డిపల్లి గ్రామస్తులు బ్రిడ్జి నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద అండర్పాస్ వదులుతామని హామీ ఇస్తే తప్ప పనులు కొనసాగనివ్వమని ముదిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మీనాశేఖర్‌గౌడ్, రాయపల్లి గ్రామ సర్పంచ్ గాయత్రి మల్లేష్‌గౌడ్ ముదిరెడ్డిపల్లి గ్రామస్తులుఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న ప్రాంతానికి చేరుకుని అక్కడ పనులను ఆపివేశారు. తమకు ఖచ్చితమైన హామీని ఇచ్చిన అనంతరమే పనులు కొనసాగించాలని వారు సంబంధిత రోడ్డు సిబ్బందికి సూచించారు.

## క్రీడాకారులకు సన్మానం

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** స్తానిక మక్తల్ పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని, మక్తల్ అంబేద్కర్ భవనం ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మక్తల్ పరిసర ప్రాంతాల నుండి విశ్రాంత పీఈటి బి. గోపాలం శిక్షణలో శిక్షణ పొంది, వివిధ క్రీడలలో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొన్న 58 క్రీడాకారిణులను, గోపాల్‌ను అంబేద్కర్ యువజన సంఘం వారు సన్మానించారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కురుమయ్య,బి. కొండయ్య, చైర్మన్ మానస, పి. నరసింహా గౌడ్, చిన్న హనుమంతు, రిటైర్డ్ సీఐ ఎల్. రాములు, జుట్ల శంకర్, జుట్ల నర్సింలు, విభూషణ్, విజయ్ కుమార్ సంఘం సభ్యులు మెమొంటో శాలువా అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులను గుర్తించి అభిమానంతో ఘనంగా సన్మానించి, గౌరవించి ప్రోత్సహించి నందులకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ ా్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా అప్పుడు మనం రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి కొండయ్య మున్సిపల్ చైర్పర్సన్ మానస హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మన్ పినరసింహ గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కుర్మయ్య అంబేద్కర్ సంఘం నాయకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రైస్తవుల పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



క్రైస్తవ సోదరులతో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, ఏప్రిల్,14 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని క్రైస్తవులు పాస్టర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శాలెం ఎంబి చర్చి ఆవరణలో నియోజకవర్గంలోని నూతన పాస్టర్ల కమిటీ ని సన్మానించారు. అచ్చంపేట క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్రైస్తవులు పాస్టర్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా వ్యక్తిగతంగా వారికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి 24 గంటలు తన అందుబాటులో ఉంటానని వారు ఏ రాత్రి అయిన సమస్యల కోసం తమ వద్దకు రావచ్చునని అన్నారు. నియోజకవర్గంలోని చర్చిల నిర్మాణం పాస్టర్లకు ఇందిరమ్మ ఇండ్లు తోపాటు అన్ని ప్రభుత్వ పథకాలలో అవకాశం కల్పిస్తామని అన్నారు. ప్రస్తుత కమిటీ ద్వారా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని వారి ఆధ్వర్యంలోని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. పాస్టర్లు క్రైస్తవులు ప్రభుత్వమే ఈ ప్రభుత్వానికి వారి సహకారం దీవెనలు ఎప్పటికీ ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాస్టర్ల కమిటీని ఘనంగా సన్మానించారు అదే విధంగా పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం పాస్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు ఆశీర్వాదం, అధ్యక్షులు కే .అబ్రహం, ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జాన్ సొలోమోన్,ప్రధాన కార్యదర్శి షాలెంరాజు,సహాయ కార్యదర్శులు ఆర్ వెంకటయ్య, సంధ్యారాణి. ఆర్థిక కార్యదర్శి రాజారత్నం,ఆడిటర్ సుజ్ఞాని, క్రిస్టఫర్, షాలెం రాజు, కమిటీ సభ్యులు ఏలియా,ఆనంద్,రాజు, శ్రీను,రామస్వామి, పరంజ్యోతి ,సత్యం, తిమోతి ,శామ్యూల్, ఎలియాజర్ ,దినకర్, సురేష్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, అచ్చంపేట క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మీసాల సుధాకర్ సెక్రటరీ బొంత ప్రభాకర్, సుందర్ రాజ్, ఎంబి శాలెం చర్చ్ చైర్మన్ జేమ్స్, అబ్షాలోము, కరుణాకర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన జాగృతి కళాశాల విద్యార్థులు

◆ విద్యార్థులను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



విద్యార్థులను సన్మానిస్తున్న మాజీ మంత్రి

**వనపర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఐపిఇ 2026 ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పట్టణంలోని జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో బైపిసిలో ఉజ్మా హజారా, । 438/440 మార్కులతో 2వ ర్యాంకును, అదే విధంగా ॥ బైపిసిలో బీ.అనుష్ణ 994/1000 మార్కులతో ఉమ్మడి జిల్లా ఫస్ట్ ర్యాంకును సాధించి మరొకసారి వనపర్తిలో ప్రతిభ చాటారు,ఈ విషయాన్ని తెలుసుకున్న మాజి మంత్రి నిరంజన్ రెడ్డి జాగృతి కళాశాలకు వచ్చి స్టేట్ ర్యాంకర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజి మంత్రి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, రాష్ట్ర స్థాయి ర్యాంకులను,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు.అదే విధంగా జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో సిహెచ్.అర్జున్ 91.69 తో జిల్లాలో అగ్రగామిగా నిలవడం జరిగింది అని కొనియాడారు జిల్లాలో ఇంటర్ విద్యలో ఐపిఇ మార్కులతో పాటు జెఇఇ, నీట్, ఎప్‌సెట్ లలో కూడా కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా జాగృతి కళాశాల నిలవడం ఎంతో సంతోషంగా ఉంది అని జాగృతి కళాశాల ప్రిన్సిపల్ డా.అంబటి వినోద్ కుమార్ ను యజమాన్య సభ్యులు భాస్కర్, శ్యామ్ కుమార్,సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ , వాకిటి శ్రీధర్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి,భాగ్యరాజు, హేమంత్ తదితర నాయకులు, యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



**బాలానగర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిదిలోని మొదంపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి, అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరిగినప్పుడే, దేశ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా వెంకట్

**దేవరకద్ర, ఏప్రిల్14 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా వెంకట్ ఎన్నిక కావడం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ దేవరకద్ర అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. అందుకు అంబేద్కర్ సంఘ సభ్యుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అంబేద్కర్ యువజన అధ్యక్షుడిగాఎన్నికైనందుకు అంబేద్కర్ యువజనసంఘం సభ్యులకు, కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని వెంకట్ స్పష్టం చేశారు.

## లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాపీని అందజేసిన సర్పంచ్



ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న సర్పంచ్

**దేవరకద్ర ,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని పేరూరు గ్రామానికి చెందిన కొత్త తిరుపతిరెడ్డికి పేరుర్ సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డి అందజేశారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదల సొంతింటి కల నిజమవుతుందని ఆమె తెలిపారు.బిల్లుల కోసంఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా బిల్లులుఇప్పిస్తామని డబ్బులుఅడిగితే తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, పేరూరు సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డికి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కరపత్రాలు విడుదల

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్ లో పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జిల్లా అగ్నిమాపక అధికారి అగ్నిమాపక యంత్రాన్ని వినియోగించే విధానాన్ని అదనపు కలెక్టర్ ముందు ప్రదర్శించారు.

## ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం

**దామరగిద్ద, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం భాగంగా మండల స్థాయిలో నాలుగు రోజుల పాటు క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలు కృతన్‌పల్లి హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడినాయి. ఈ క్రీడా పోటీలలో మండలంలోని పలు గ్రామాల జట్లు ఉత్సాహంగా పాల్గొని తమప్రతిభనుప్రదర్శించాయి.వాలీబాల్ ఫైనల్లో బాపన్ పల్లి వర్సెస్ ఉల్లిగుండం జట్లు పోటీ పడగా ఉల్లిగుండం జట్టు విజేతగా నిలిచింది. కోకో పోటీల్లో నర్సాపూర్ వర్సెస్ ఇట్లపూర్ తలపడగా ఇట్లపూర్ జట్టు గెలుపొందింది. కబడ్డీ పోటీల్లో దామరగిద్ద వర్సెస్ మొగలమడ్క మధ్య జరిగిన ఫైనల్లో మొగలమడ్క జట్టు విజయం సాధించింది.బాలికల విభాగంలో కూడా ఉత్సాహభరిత పోటీలు జరిగాయి. కబడ్డీలో ముస్కంపల్లి వర్సెస్ కానుకుర్తి పోటీ పడగా ముస్కంపల్లి జట్టు గెలుపొందింది.కోకోలో కానుకుర్తి వర్సెస్ ముస్కాన్ పల్లి పోటీ పడగా కానుకుర్తి జట్టు విజేతగా నిలిచింది. వాలీబాల్‌లో ఇట్లాపూర్ వర్సెస్ దామరగిద్ద మధ్య జరిగిన పోటీలో ఇట్లాపూర్ జట్టు గెలుపొందింది.విజేతలుగా నిలిచిన జట్లునియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవిందు, ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం దామరగిద్ద మండల ఇన్‌చార్జ్ లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, సీనియర్ నాయకులుగోపాలరావు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ నబీ, మండల ప్రధాన కార్యదర్శి అంజయ్ గౌడ్, మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలోకార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామలింగప్ప, మోనిష్ చారి, కావలిలాలప్ప, కుమ్మరి నారాయణ, కావలి వెంకటప్ప, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ క్రీడా పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించాయని నిర్వాహకులు తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకున్న దేవరకద్ర విద్యార్థిని నిత్య

**దేవరకద్ర, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో దేవరకద్ర విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో అవార్డును గెలుచుకుంది.దేవరకద్ర పట్టణానికి చెందిన జర్నలిస్టు సంఘం గౌరవ అధ్య క్షులు రమేష్ చారి, మాధురి దంపతుల కూతురు వి. నిత్య మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సంస్కార్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. విద్యార్థి నిత్య రాష్ట్ర స్థాయిలోఈఅభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరచడంతో రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని ఉపాధ్యాయులతో కలిసి హైదరాబాదులో అవార్డును అందుకుంది. విద్యార్థి ఉత్తమ బహుమతి సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి

### కర్నే తండా వెట్ రన్ సక్సెస్

**ఖిల్లాగణపురం ఏప్రిల్14, ప్రభాతవార్త:** మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి మేరకు మండల పరిధిలోని కర్ణ తాండ వెట్ రన్ సోమవారం విజయవంతమైనట్లు తాజా మాజీఎంపీపీ కృష్ణ నాయక్ అన్నారు. 70 కోట్ల రూపాయలతో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కర్నేతాండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఈ పథకంతో నాగర్ కర్నూల్ జిల్లా తో పాటు వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలంతో పాటు పెద్దమందడి మండలంలో దాదాపు 20 గ్రామాలకు సాగునీరుతో పాటు త్రాగునీరు లభిస్తుందని నాలుగు వేల ఎకరాలకు పైగా సాగునీరు కూడా అందుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతుల పొలాలకు సాగునీరు అందిస్తారని ఈ పథకాన్ని రూపొందించి అమలుపరిచిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి మండల ప్రజలతో పాటు గిరిజనులు అందరూ కూడా రుణపడి ఉంటామని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం

మొదటి పేజీ తరువాయి భాగం..

న్యాయం జరుగుతోందని అన్నారు.అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలను ఎదుర్కొంటూ ఆయన చూపిన దారిని అనుసరించాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా ఐక్యంగాఉండి అన్యాయాలపైపోరాడితేనే సమాజంలో సుస్థిర మార్పు సాధ్యమవుతుందని తెలిపారు విద్య ద్వారానే వ్యక్తి జీవితంలో మార్పు సాధ్యమని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో లక్ష్య సాధన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, ఆర్అండ్‌బి ఈఈ వెంకట్రాములు, షెడ్యూల్ కులాలఅధికారి అబ్దుల్‌ఖలీల్ మున్సిపల్ కమిషనర్ నరసయ్య, సీపీఓ వాహన్, డీపీఆర్ఓ రషీద్ ఆర్టీవో మేఘా గాంధీ, కౌన్సిలర్ భరత్, మహేష్ సంఘ నాయకులు విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయడం కూడా ముఖ్యమైన అనితెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత చదువుల ద్వారా ఏదైనా సాధించగలరని తెలిపారు. ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ ఇంటి మొత్తానికి జ్ఞానాన్ని పంచుతుందని కాబట్టి మహిళలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీసభ్యులను ముఖ్య అతిథులుశాలువా, మెమొంటోతో సత్కరించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు చిరంజీవి, సభ్యులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, కళాకారులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డా.వినీత్ మాట్లాడుతూ, మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని తెలిపారు. క్రమశిక్షణతో జీవనం గడిపితే విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్.ఏ. రైటింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉట్కూరుసర్పంచ్ రేణుక భరత్ ఈడీఎస్‌సీ కార్పొరేషన్ అధికారి అబ్దుల్ ఖలీల్, తహసీల్దార్ రవి, ఏఎస్‌డబ్ల్యూ పరమేశ్, వార్డెన్ వెంకటేశ్, సిఐ/ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పునుంతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలంలోని దాసర్లపల్లి గ్రామానికి చెందిన గత కొన్ని నెలల క్రితం తల్లి, కూతురు మరణించడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ బోధన పల్లి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ఉపసర్పంచ్ పొన్నగంటి శంకర్, వార్డు సభ్యులు 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా బిజెపి నాయకుడు గంగుల అమరేందర్ రెడ్డి వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి 5 వ వేల ఆర్థిక సహాయం అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినవారికి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చినా మేమున్నాం అనే భరోసా కల్పిస్తామని ఉప సర్పంచ్ పొన్నగంటి శంకర్ పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ అగ్నిమాపక దినోత్సవం

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణం ఫైర్ స్టేషన్ నందు జాతీయ అగ్నిమాపక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక సిబ్బందికి మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో అగ్ని మాపక సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తుంచుకొని వారికి సన్మానం చేశారు.సమాజంలో ప్రతి డిపార్ట్మెంట్‌తో పాటుముఖ్యంగా ఫైర్ డిపార్ట్మెంట్ చేస్తున్న సేవలు అందరికీ ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా వి 108 ఏ జాయింట్ ట్రెజరర్ మనసాని నాగరాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్లు కల్వ శ్రీనివాస్, బిలకంటి నరసయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కోశాధికారి తాళంపల్లి పవన్, ఫైర్ ఇంచార్జ్ ఏఎస్ఐ నరేష్ గౌడ్, ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీలకు సన్మానం

**మద్దూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి మునిసిపల్ అధ్యక్షుడు జీడి వెంకట్ రాములు, జనరల్ సెక్రటరీ కుడుగుంట నరసింహులు గౌడ్‌లను ఎన్నికైన సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్నేహితులు పాల్గొని అభినందనలు తెలిపారు. సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వీరన్న గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాయకుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**ABR.CF NO: 204 OF 2025**

Between
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KHYM03R-26, HABSIGUDA-2 CAO BRANCH. ...DISPUTANT
AND
**Mr. K. JAIPAL & Others** ...OPPONENTS

To,
1. **Mr. Jaipal Katepaga,** S/o. Laxmaiah , Aged About : 43 Years,Occ: Track Mntr - Ii Emp Id No. 243if130159 Govt Of India South Central Railway Hyderabad Division .R/O: H.NO. 1-111/1 Sc Colony, Balanagar ,RANGAREDDYGUDA Shadnagar mahabubnagar,Telangana, India, 509202.
2. **Mrs. Laxmi Katepaga,** W/o. Madhu,Aged About :40 Years,Occ: Senior Assistant Emp Id No. 1707167 Govt Of Telanganagovt General Hospital Mahabubnagar,R/O:H No 3-1-1/A/D, Veerannapet, Mahabubnagar, Mahabubnagar, Telangana, India - 509001.
3. **Mr. Chandraiah,** S/o. Somaiah,Aged About :52 Years,Occ: Man Mazdoor Emp Id No. 1749019 Govt Of Telangana Executive Engineer Irrigation Division No. 2 Mbnr. R/O: H-N-15-3-19, Bandameedipally, Mahabubnagar, Mahabubnagar, Telangana, India - 509001
4. **Mr. Yadaiah Korpali,** S/o. Balaiah K,Aged About :45 Years,Occ: Typist Emp Id No. 1717690 Govt Of Telanganaexecutive Engineer I & Cadd Irrigation Div 2 Mbnr.R/O:H-N-7-169, Old Bazar Badepally, Jadcherla, Mahabubnagar, Telangana, India - 509301.
5. **Mr. Khureshi K Md,** S/o. Hussain,Aged About :47 Years,Occ: Office Subordinate Emp Id No. 0948146 Govt Of Telangana executive Engineer Irrigation Div 2 Mbnr. R/O:H.No 14-10-80/5/D, Vigneswara Colony Sr Nagar Back Side, Marlu, Mahabubnagar, Telangana, India - 509001.
6. **Mrs. Suhasini Katepaga,** W/o. Jaipal,Aged About :40 Years,Occ: House Wife. R/O:H No 1-111/1, Sc Colony, Ranga reddy Guda, Mahabubnagar, Mahabubnagar, Telangana, India - 509001

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of **Rs.5,91,339/-** You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **12-05-2026 the at 01.00 P.M** filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
**J. SRINIVAS REDDY, ADVOCATE,** Hyderabad

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**ABR.CF NO: 254 OF 2025**

Between
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.** KHYT01T-49, HABSIGUDA-2 CAO BRANCH. ...DISPUTANT
AND
**Mr. P. CHANDRA RAJU & Others** ....OPPONENTS

To,
1. **Mr. Polepally Chandra Raju,** S/O. Yerranna, Aged About : 38 Years,Occ: Business - Pcl Traders And Real Estate Nagarkurnool, Mahabubnagar, Telangana .R/O: H No. 13-110/6/A, Snehapuri Colony, Nagarkurnool, Backside Hp Petrol Bunk, Mahabubnagar, Telangana, India, 509209.
2. **Mr. Kollampally Sathyanarayana,** S/O. Srinivasulu,Aged About :61 Years,Occ: School Assistant (TELUGU) Emp Code. 1740621 Education Dept., Govt Of Telangana Z P H S Jajapur., Dist & Mdl. Narayanpet, T S. .R/O: H No. 1-6-42/33, Baba Colony, Narayanpet Mahabubnagar, Telangana, India, 509210.
3. **Mr. Miryala Thirupathaiah,** S/O. Anjaneyulu, Aged About 43 Years,Occ. Police Constable Pc-3321 Emp Code. 1005740 Police Dept., Govt Of Telangana Dir Genl Insp Genl Of Police Ar Nagarkurnool Telangana .R/O. H No. 1-97, Cherla Thirumalpoor, Uyyalawada Mahabub nagar, Telangana, India, 509209.
4. Mr. Teegala Raju, S/O. Balaiah,Aged About :38 Years, Occ: Proprietor - Laxmi Communications Nagarkurnool, Mahabub nagar, Telangana .R/O: H No. 17-35, Sri Nagar Colony, Nagarkurnool Mahabubnagar, Telangana, India, 509209.
5. **Mr. Pallemony Srinivasulu,** S/O. Balaswamy, Aged About :39 Years,Occ: Business Event Organisor Nagarkurnool, Telangana .R/O: H No. 18-97/1, Sanjay Nagar Colony, Nagarkurnool Mahabubnagar, Telangana, India, 509209.
6. **Mr. Gabbi Rajashekar,** S/O. Narasaiah, Aged About :47 Years,Occ: Business Lic Agent And Real Estate Nagarkurnool Telangana .R/O. H No. 25-13/1, Subash Nagar Colony, Nagarkurnool, Mahabub nagar, Telangana, India, 509209.
7. **Mr. Chila Mallikarjun,** S/O. Anjaneyulu, Aged About :39 Years,Occ: Business Lic Agent And Real Estate Nagarkurnool, Mahabubnagar, Telangana. R/O: H No. 2-13/4/A, Cherla Thirumalapur, Uyyalawada, Tadoor, Mahabub nagar, Telangana, India, 509209.
8. Mrs. P Lavanya, W/O. Chandraraju, Aged About :31 Years,Occ: Ps Wife .R/O: H. No.13-110/6/A, Backside Hp Petrol Bunk, Snehapuri Colony, Nagarkurnool, Mahabub nagar, Telangana, India, 509209.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of **Rs.6,10,139/-** You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **12-05-2026 the at 01.00 P.M** filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
**J. SRINIVAS REDDY, ADVOCATE,** Hyderabad.

